



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

## గ్రేటర్ హైదరాబాద్

గురువారం 27 నవంబర్ 2025 పేజీలు 11


### భారతదేశం ఐక్య దేశంగా నిలదొక్కుకోవడంలో

# పటేల్ పాత్ర ఎంతో అపారమైనది

**రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జాతీయ సమగ్రత,ఐక్యత, రాజ్యాంగ బద్ధత వంటి విలువలను నేటి యువత స్ఫూర్తి తీసుకురావాలని రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ అన్నారు.“ సర్ధార్ 150 యూనిటీ మార్చ్” వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని జరుపుకుంటూ బుధవారం మేరా యువ భారత్ కేంద్రం హైదరాబాద్,జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్తా ఆధ్వర్యంలో చార్మినార్‌నుంచి ముస్లింజంగ్ బ్రిడ్జివద్దనుంచి భగత్‌సింగ్ విగ్రహంవరకు “సర్దార్ ః150 యూనిటి మార్చ్” కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్,భరతమాత చిత్రపటాలకు ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని,మాజీ కేంద్ర హోం శాఖ మంత్రిగా

మిగతా 2లో

# 30న ధర్నా చౌక్‌లో బీసీల రాజకీయ యుద్ధభేరి సభ

- డిసెంబర్ 8 , 9 తేదీలలో చలో ఢిల్లీ
- 42 శాతం రిజర్వేషన్లలో రాజీ పడం
- పార్టీపరంగా 60 కూడా ఇస్తామని, 17 శాతం కూడా లేని రిజర్వేషన్లు
- గత ప్రభుత్వంలో బీసీలకు 23% రిజర్వేషన్లు
- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలి
- జీవో నెం 46 తో బీసీలను రాజకీయ సమాధి చేశారు
- ఏడు జిల్లాలలో 10 శాతంలోపే రిజర్వేషన్లు
- భద్రాది కొత్తగూడెంల్లో జీరో రిజర్వేషన్లు
- రాజ్యాంగాన్ని ఎన్నికల సంఘం ఖూనీ చేసింది
- అఖిలపక్షంతో సీఎం ఢిల్లీ వెళ్లాలి
- రాష్ట్రపతి , గవర్నర్ కార్యక్రమాలని సీఎం బహిష్కరించాలి
- నేటి నుంచి శాంతియుతంగా, చట్టబద్ధంగా నిరసనలు
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు గొంతు కోసిందని, 17 నాటి క్యాబినెట్ సమావేశంలో పార్టీ పరంగా 60 శాతం ఇస్తామన్న ముఖ్యమంత్రి, 17 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బీసీలను రాజకీయ సమాధి చేయడమేనని బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహించారు. దీనికి నిరసనగా ఈనెల 30న సుందరయ్య పార్కు నుంచి ఇందిరా పార్క్ వరకు బీసీ నేతలతో ర్యాలీ నిర్వహించి, బీసీల రాజకీయ యుద్ధ భేరి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రకటించిన సర్పంచ్ రిజర్వేషన్లలో ఏడు జిల్లాలలో అదిలాబాద్, అసిఫాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, మంచిర్యాల ,ములుగు జిల్లాలలో 10 శాతంలోపే రి అమలయ్యాయని అన్నారు. భద్రాది , కొత్తగూడెం జిల్లాలలో జీరో రిజర్వేషన్లు బీస లకు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మే రకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కోఆర్డినేటర్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు

మిగతా 2లో



### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా వల్లాల నవీన్ యాదవ్

# ప్రమాణ స్వీకారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసనసభ్యులు (ఎమ్మెల్యే)గా వల్లాల నవీన్ యాదవ్ బుధవారం శాసనసభలో అధికారికంగా ప్రమా ణ స్వీ కారం చేశారు. శాసనస భాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో నవీన్ యాదవ్ ఘనం గా ప్రమాణ స్వీకారం చేసి, ప్రజల ఆశలు, నమ్మకాలను నిలబె ట్టుకునే బాధ్యతతో శాసనసభ సభ్యునిగా తన పదవిని చేపట్టారు .ప్రజాసేవే పరమావధిఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లా డుతూ, ప్రజా సేవను అత్యు న్నత లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగు తానని స్పష్టం చేశారు.

మిగతా 2లో



### దీక్షా దివాస్ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని తెలంగాణ భవన్ లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతం చేయాలనీ బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షత తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధనకై బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29, నవంబర్ 2009 రోజు దీక్షా దివాస్ అని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న దీక్షా దివాస్ ప్రాముఖ్యతను నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎవరి బిక్షో కాదని, అమరవీరుల త్యాగం, కేసీఆర్ మొక్కవోని దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా, జీహెచ్ఎంసీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజ్యాంగ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**● హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్ ● మెగా సిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో**

**● రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : యువత చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్ అన్నారు. మెగాసిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బిర్లా సైన్స్ సెంటర్ లోని భాస్కర ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో న్యాయ, ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయవాదులకు అవార్డులను అందజేయడం సంతోషదాయకమన్నారు. ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.ఎల్ పాండు, క్యూర్ వెల్ క్లినిక్, సాయి కిరణ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ టి. ఆనంద మూర్తి, ప్రముఖ న్యాయవాదులు సిహెచ్. రఘురామారావు, రాపోలు భాస్కర్ నేత , యర్రా లచ్చన్న కంజర్ల ఈశ్వర్ చారి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అంకెనపల్లి మల్లికార్జున్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాఘవ, సాయినాథ్, ఆర్. సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు శ్రీ వేంకటేశ్వర కూచిపూడి నృత్య కళా క్షేత్రం వ్యవస్థాపకురాలు నాట్య కిరీటి కె. రమా దేవి శిష్య బృందం ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# హైదరాబాద్ మాదాపూర్‌లో బోర్డు తిప్పేసిన మరో ఐటీ కంపెనీ

**● ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 లక్షలు వసూలు.....400 మంది నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు ● డబ్బులతో పరారైన డైరెక్టర్ స్వామినాయుడు**

మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఐటీ హబ్ మాదాపూర్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్' పేరుతో నకిలీ కంపెనీ నెలకొల్పి.. నిరుద్యోగులకు శిక్షణ, ఉద్యోగం హామీ పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి రాత్రికి రాత్రి పరారయ్యాడు. మొత్తం 400 మందికి పైగా విద్యార్థులు ఈ మోసానికి బలయ్యారు.కాగా గత కొన్ని నెలలుగా మాదాపూర్‌లోని ఓ కమర్షియల్ భవనంలో 'ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్' ఆఫీస్‌ను ఏర్పాటు చేశారు. ఐటీ కంపెనీలా కనిపించేలా ఇంటీరియర్, సిబ్బంది, క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. సంస్థ డైరెక్టర్ స్వామినాయుడు అందరితో నమ్మకంగా ప్రవర్తిస్తూ వచ్చారు. ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి హై-డిమాండ్ కోర్సులకు శిక్షణ ఇస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. శిక్షణ తర్వాత తమ కంపెనీలోనే ఉద్యోగం ఇస్తామని ప్రత్యేక హామీ ఇచ్చారు. ఈ నమ్మకంతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.




2.5-3 లక్షల వరకు ఫీజులు వసూలు చేశారు. మొత్తం 400 మంది విద్యార్థుల నుంచి సుమారు రూ. 10-12 కోట్ల వరకు సేకరించారని సమాచారం.

**బోర్డు తిప్పేసి రాత్రికి రాత్రే పరార్..** అయితే బుధవారం తరగతులకు వచ్చిన విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. కంపెనీ బోర్డు తీసేసి ఆఫీస్ తలుపులకు తాళాలు వేసి ఉండటంతో ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఏ ఒక్కరు కనబడకపోవడం.. స్వామి నాయుడు ఫోన్ స్విచ్ ఆఫ్ రావడం.. వాట్సాప్ గ్రూపులూ డిలీట్ కావడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో ఉండిపోయారు. అంతే కాకుండా కార్యాలయంలో ఉన్న సిస్టమ్‌లు, డేటా కూడా మాయమైనట్టు చెబుతున్నారు. అంతా సందేహంలో ఉన్న సమయంలో భవన యజమాని "అద్దె కూడా చెల్లించలేదు... అందుకే లాక్ వేశాం" అని చెప్పటంతో అసలు మోసం బయటపడింది.

**స్వామి నాయుడు కుటుంబంతో సహా పరార్..** ఈ ఘరానా మోసం వెనుక మాస్టర్ మైండ్ స్వామినాయుడు తన భార్య, తదితర కీలక సభ్యులతో కలిసి గల్లంతయ్యాడు. వారి మొబైల్ నంబర్లు, అడ్రస్‌లు, అన్ని ఆచూకీలు లేకుండా పోయాయి. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబరాబాద్ పోలీసులు వారి బ్యాంకు ఖాతాలు, లావాదేవీలు, రిజిస్ట్రేషన్ పత్రాలపై దర్యాప్తు ప్రారంభించారు.

# యాచారం శ్రీ చైతన్య పాఠశాలలో భారత రాజ్యాంగ అవగాహన కార్యక్రమం





యాచారం, మేజర్‌న్యూస్: భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్థంభమైన భారత రాజ్యాంగం గురించి అవగాహన పెంపొందించే లక్ష్యంతో, బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో "భారత రాజ్యాంగ అవగాహన కార్యక్రమం"ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాది డా. రమ్య చౌహాన్ పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగ నిర్మాణం, పౌరుల హక్కులు, మౌలిక హక్కులు, రాష్ట్ర విధాన దిశానిర్దేశక సూత్రాలు వంటి అంశాలపై వివరణాత్మకంగా తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన పెంచడం, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలను, దేశభక్తిని, ప్రజాస్వామ్య పౌర హితాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని తెలియజేశారు. విద్యార్థి దశనుండే భారత రాజ్యాంగంపై అవగాహన అత్యంత అవసరమని సూచించారు. కార్యక్రమంలో అతిథులుగా ఏ.జి.ఎం. పల్లె వెంకట్, కోఆర్డినేటర్ అలీ, తులసి, రమ్య పాల్గొన్నారు.

# భారతదేశం ఐక్య దేశంగా నిలదొక్కుకోవడంలో పటేల్ పాత్ర ఎంతో అపారమైనది

**మొదటి పేజి తరువాయి :** సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి అందించిన విశిష్ట సేవలను ఆయన కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అప్పటివరకు నిజాం ఆధీనంలోనే హైదరాబాద్‌ను 17,సెప్టెంబరు,1948న భారతదేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ అని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో ఈనాడు ప్రజలుస్వేచ్ఛాయుత జీవనం సాగిస్తున్నారని ఇది అతని పుణ్యంఅని,అందుకనే ఈ రోజు వారికి నివాళులు అర్పించడమే కాకుండా,అట్టి మహానుభావుడి చరిత్రను ప్రేరణగా, స్ఫూర్తిగా భావితరాలకి అందించాలన్నారు. పటేల్ అందించిన స్ఫూర్తితో భారతదేశ ఐక్యతను ధృఢపరిచేందుకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి,ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే చొరవ తీసుకున్నారు. హైదరాబాద్ సంస్థానంలో అప్పటి పరిస్థితులు ప్రజాస్వామిక విలువలకు విరుద్ధంగా ఉన్నాయని,రజాకార్ వ్యవస్థవల్ల అప్పటి ప్రజలు ఆనేక ఆంక్షలు,ఆందోళనలు ఏదుర్కొన్నారని ఆయన తెలిపారు. 565 సంస్థానాల విలీనంలో ఆయన చూపిన ధైర్య నిర్ణయాలు,దూరదృష్టి,రాజనీతక నైపుణ్యం భారతదేశ భౌగోళిక సమగ్రతను పునాది అయిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మ నిర్బర్ భారత్ ప్రతిజ్ఞ చేయించి తదుపరి వివిధ క్రీడా రంగాల్లో రాణించిన క్రీడాకారులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.వై. భారత్ (ఏ.పి.అండ్ టిజి.) రాష్ట్ర సంచాలకులు అన్నుమన్ ప్రసాద్ దాస్,అదనపు జిల్లా కలెక్టర్ జి. ముకుందరెడ్డి,జిల్లా యువజన అధికారి కుష్బూ గుప్తా,ప్రముఖులు,విద్యార్థులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా వల్లాల నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం



**మొదటి పేజి తరువాయి :** ఆయన తన కార్యాచరణను ఈ క్రింది అంశాలపై ప్రధానంగా కేంద్రీకరించనున్నట్లు తెలిపారు: జూబ్లీహిల్స్ అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం %-% ఈ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకుంటానని, నియోజకవర్గ ప్రజలకు మరింత సమీపంగా సేవ చేస్తానని వెల్లడించారు. అభివృద్ధి పథకాల అమలు, యువతకు అవకాశాల విస్తరణ, మరియు మౌలిక వసతులను బలపర్చడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

**ప్రముఖుల అభినందనలు..** ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పలువురు ముఖ్యులు హాజరయ్యారు. మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, మంత్రివర్యులు దుదిళ్ల శ్రీధర్ బాబు, అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఫైన్ ఖురేషి, పలువురు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులు, అనుచరులు, అభిమానులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నవీన్ యాదవ్ గారిని అభినందించారు.

## 30న ధర్నా చౌక్‌లో బీసీల రాజకీయ యుద్ధభేరి సభ

**మొదటి పేజి తరువాయి :**వేముల రామకృష్ణ, జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ లతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. రాజ్యాంగాన్ని ఎన్నికల సంఘం ఖూనీ చేసిందని, నోటిఫికేషన్ విడుదలకు నామినేషన్లకు ఒకేరోజు గడువుతో బీసీలను ఆందోళనలో పడేసిందని విమర్శించారు. ఎస్టీలు 100 శాతం ఉన్న జిల్లాలలో బీసీలకు కేటాయించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. జీవో నెంబర్ 9 ప్రకారం 42 శాతం రిజర్వేషన్లలో నల్లగొండలో 310 గ్రామాలలో బీసీలకు 140 స్థానాలు మాత్రమే దక్కడం విడ్డూరమన్నారు. 2019లో బీసీలకు ఉన్న 23 శాతం రిజర్వేషన్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించడం సిగ్గుచేటని అన్నారు. బీసీలను పచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ తిరుపట్ల బీసీ నేత, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి హామీను తుంగలో తొక్కి తడి గుడ్డతో గొంతు కోసి నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. కాంగ్రెస్, బిజెపిలు అనుకుంటే 24 గంటల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని అన్నారు. నవంబర్ 25 బీసీలకు చీకటి దినంగా అభివర్ణించారు. ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. బిల్లుపై సంతకం పెట్టని రాష్ట్రపతికి ఎందుకు గౌరవ వందనం చేశారని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి కార్యక్రమాలను ముఖ్యమంత్రి నేటి నుంచి బహిష్కరించాలని సూచించారు. డిసెంబరు ఒకటి నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటును స్తంభింప చేయాలని తెలిపారు. వచ్చే డిసెంబర్ 8, 9 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇకనుంచి బీసీలు ప్రభుత్వ తీరు పట్ల శాంతియుతంగా, చట్టబద్ధంగా గ్రామ గ్రామాన నిరసనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ నేతలతో కలిసి యుద్ధభేరి సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా పెరిక సురేష్ ను నియమిస్తూ జేఏసీ చైర్మన్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు శేఖర్ సగర ఉప్పల, కనకాల శ్యాం కుర్మా ,తారకేశ్వరి, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, జాజుల లింగం గౌడ్, వరికుప్పల మధు, గూడూరు భాస్కర్, కొప్పుల చందు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గౌతమి తదితరులు పాల్గొన్నారు

## చింతల్ బస్తీలో...ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**అంబేద్కర్, జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చింతల్ బస్తీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు మ పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీరామ ఉపేంద ర్, సంధి గారి నర్సింగరావు, ఎండబ్ల్యూజే యు రాష్ట్ర నాయకుడు మనోహర్, సంకూరి శ్రీనివాస్, బి.రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకుడు కరణం గోపి,శేఖర్ మోరే, రాజు గౌడ్,ఎస్.రమేష్, ఇస్మాయిల్, ఆర్.శివకుమా ర్, కె.రామరాజు, సి.రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పాల్గొని ప్రసంగించారు.దేశానికి ఎప్పుడైనా సంక్షోభం వచ్చినా, ఆ సంక్షోభాన్ని పరిష్కరించే జవాబు మన రాజ్యాంగమే. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగానికి ఆమోదం లభించింది. బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగ నిర్మాణ సమయంలో ఆరుగురు తెలుగువారు ముఖ్య పాత్ర పోషించారు.మనకు వాక్ స్వేచ్ఛ ఉంది, దాంతో పాటు రాజ్యాంగాన్ని గౌరవించుకునే బాధ్యత కూడా మనపై ఉంది. హక్కులను అనుభవించే సమయంలో బాధ్యతగా ఉండాలి.కొంతమంది సోషల్ మీడియాలో లేదా ఇతర ఫ్లాట్ ఫారమ్‌లలో వాక్ స్వాతంత్ర్యం పేరుతో అడ్డంగా మాట్లాడుతూ, భరతమాతను కూడా కించపరుస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగాన్ని అనేకసార్లు ఉల్లంఘించారు.నాడు తన ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదని హైకోర్టు నిర్ణయం ప్రకారం డిస్మిస్సలిపై చేయబడినప్పటికీ, అన్యాయంగా ఎమర్జెన్సీ విధించి, అనేక వ్యక్తులను, చిన్నారులు సహా జైల్లో పెట్టారు. యూపీఏ హయాంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను డిస్మిస్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక రకాలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘించింది. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో దేశంలో రాజ్యాంగబద్ధంగా పాలన జరుగుతోంది.రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ గారి జ్ఞాపకార్థం, గౌరవార్థంగా ఐదు ప్రదేశాలను "పంచతీర్థం"గా అభివృద్ధి చేశారని తెలిపారు. యూపీఏ పాలనలో దేశంలో అనేక స్కాంలు, నిరుద్యోగం, ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లింది.భారతీయ జనతా పార్టీలో అత్యధిక ఎస్సీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నారు.. బీసీలకు సముచిత స్థానం కల్పించబడింది.మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేలా పార్లమెంట్‌లో నారీ శక్తి వందన్ అధినియమ్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.తెలంగాణలో గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ %-% ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం విస్మరించాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రాజ్యాంగం ముఖ్యం కాదు, రాజకీయ లబ్ధి మాత్రమే ముఖ్యం.కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని హననం చేయడానికి కుట్ర చేస్తోంది.. బిజెపి మాత్రమే రాజ్యాంగాన్ని రక్షిస్తుందనీ పేర్కొన్నారు.

# ఇంటివద్దకే పార్శిల్ బుకింగ్ - డెలివరీ సేవలు : దక్షిణ మధ్య రైల్వే

- పార్శిల్ సేవలను బుకింగ్ నుంచి స్వీకరించే వరకు ఏకీకృతం
- అప్లికేషన్ ఆధారిత పార్శిల్ లాజిస్టిక్స్ సేవలను అభివృద్ధి చేయనున్న దక్షిణ మధ్య రైల్వే
- రైలు వినియోగ దారులకు ఇంటివద్దకే పార్శిల్ బుకింగ్ - డెలివరీ సేవలను అందించడం దీని లక్ష్యం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్ ప్యాసింజర్ లేదా పార్శిల్ రైళ్ల ద్వారా పార్శిల్ బుక్ చేసుకోవాలనుకునే వినియోగదారులకు ఇంటివద్దకే సజావుగా పార్శిల్ బుకింగ్ - డెలివరీ సేవలను అందించే లక్ష్యంతో, మొదటి మైలు, చివరి మైలు కనెక్టివిటీని అనుసంధానించే అప్లికేషన్‌ను రూపొందిస్తోంది. ఈ అప్లికేషన్ మొదట పైలట్ ప్రాతిపదికన జోన్ యొక్క హైదరాబాద్ డివిజన్ వ్యాప్తంగా అందుబాటులో ఉంచబడుతుంది. ఈ విషయంలో, జోన్ ఆసక్తిగల పార్టీలు లేదా ఏజెన్సీలను ఫస్ట్ మైల్ (పికప్) మరియు లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా) తో సమన్వయ పరిచే విధంగా లాజిస్టిక్స్/ఫ్లీట్ సేవలను అందించడానికి రైల్వేలతో భాగస్వామ్యం కోసం ఆహ్వానిస్తుంది. ఈ చొరవ కింద భాగస్వామ్యం కావడానికి ఆసక్తి ఉన్న పార్టీలు లేదా సర్వీస్ ప్రొవైడర్లు చర్చించడానికి , సహకారం మరియు నమోదు ప్రక్రియ కోసం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన హైదరాబాద్ డివిజన్‌లోని వాణిజ్య విభాగాన్ని మెయిల్ ద్వారా లేదా స్వయంగా సంప్రదించాలని సూచించారు. ఈ సమగ్ర డిజిటల్ పరిష్కారం ఫస్ట్ మైల్ (పికప్) , మిడ్ మైల్ (రైల్వేలు ద్వారా రవాణా) లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను ఏకీకృత ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకువచ్చి, వినియోగదారులకు పార్శిల్ రవాణాను సులభతరం, వేగవంతమైన, మరింత పారదర్శకంగా చేస్తుంది. నెక్స్ట్ జెన్ రైల్ పార్శిల్ యాప్ పార్శిల్ సరుకులను బుకింగ్ చేయడానికి, సరుకులను ట్రాక్ చేయడానికి మరియు నిర్వహించడానికి వన్-స్టాప్ ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడుతుంది. ఇది పరిశ్రమలు, వ్యక్తులు, వ్యాపారాలు, లాజిస్టిక్స్ భాగస్వాములను ఒకే డిజిటల్ వ్యవస్థ కిందకు తీసుకురావడానికి రూపొందించబడింది, ఇది ఎండ్-టు-ఎండ్ రవాణా మరియు సౌలభ్యాన్ని కల్పిస్తుంది. ఇది సామాన్యులు తమ ఇళ్లలో కూర్చొని దేశంలోని ప్రతి మూలకు పార్శిల్ సరుకులను బుక్ చేసుకోవడంలో సహాయం ✓డుతుంది. యాప్ యొక్క విశిష్టతలు మరియు ప్రయోజనాలు:- ✓ఆన్‌లైన్ బుకింగ్ మరియు డిజిటల్ చెల్లింపులు , రియల్ టైమ్ పార్శిల్ ట్రాకింగ్✓సజావుగా ఎండ్-టు-ఎండ్ సర్వీస్ %-% పార్శిల్ ను ఇంటినుంచి బుక్ చేసుకొని వాటిని తీసుకొని గమ్యస్థానం లోని ఇంటికి అందించడం. ✓మెరుగైన పారదర్శకత మరియు చెల్లింపు సౌలభ్యం.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ సేవ వినియోగదారులకు ఇంటివద్దకే పార్శిల్ సేవను అందించడం ద్వారా పార్శిల్ రవాణాలో కీలకమైన మార్పు దిశగా కాగలదని పేర్కొన్నారు. మొదటి మైలు, చివరి మైలు సేవల కోసం రైల్వేలతో కలసి ముందుకు వెళ్ళడానికి సహకరించాలని ఆయన లాజిస్టిక్స్ సర్వీస్ ప్రొవైడర్లకు సూచించారు తద్వారా ఇద్దరికీ లాభదాయక పరిస్థితి అవుతుందని తెలియజేశారు.

## కార్మికుల ఉపాధికి వ్యతిరేకంగా నిలుస్తున్న లేబర్ కోడ్స్ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము - ప్రజా సంఘాల నేతలు

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం అమలు పరుచాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ విధానం ద్వార తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక కర్షకులు ఎంతో నష్టపోయో అవకాశం ఉంటుందని కార్మిక సంఘాల నేతలు మండిపడ్డారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్ రెండు బొమ్మల వద్ద జూబ్లీహిల్స్ జోన్ సీఐటీయు ఆద్వర్యంలో బుదవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘం నేత సాయి శేషగిరి రావు, రహ్మత్‌నగర్ డివిజన్ సీఐటీయు ప్రధాన కార్యదర్శి దేవదాస్ మాట్లాడుతూ కార్మికులకు రక్షణగా నిలుస్తున్న 29 చట్టాలను సవరించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు పరుచాలని చూస్తున్న నాలుగు కోడ్ల చట్టం ద్వార ఎలాంటి ఫలితం దక్కదని కార్మిక సంఘాలు గుర్తించాయి. బడా పెట్టుదారులకు లబ్ధి చేకురేవిధంగా నిర్ణయాలు తీసుకొని ఈ నాలుగు కోడ్ల చట్టంతో కార్మికకర్షకులకు మేలు జరుగుతుందన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్తున్న మాట సత్య దూరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళా అదితర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు కోర్డ్ చట్టాన్ని అమలు పరుచకపోవడమే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం సైతం ఈ చట్టం అమలుపై తగు నిర్ణయం తీసుకోవాలని కోరాతూ అన్ని కార్మిక సంఘాల ఆద్వర్యంలో ఇందిరా పార్కు వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నేతలు జైపాల్, భాగ్యరాజ్, లాలు యాదవ్, కేశప్ప యాదవ్, శివ యాదవ్, రాజు, మల్లేష్ , లాలప్ప, చెన్నయ్య, శివయ్య గౌడ్, రవి, కిష్టప్ప, మహబూబ్ బాష , బసంత్, నారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి!



రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవాన్ని చిక్కడపల్లి లైబ్రరీ లో విద్యార్థులు ఉద్యోగులు నిర్వహించారు: **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అసెంబ్లీ హాల్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేదు అని జూబ్లీహిల్స్ ఎన్నికలు నిరూపించినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు.ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసిన వారిలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.....

**కర్మన్ఘాట్ మేజర్ న్యూస్**

## శ్రీనివాసపురం కాలనీలో
# 30న భగవద్గీత పోటీల విజయోత్సవ సభ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం - శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం కళావేదికపై ఈనెల 30వ తేదీ సాయంత్రం భగవద్గీత పోటీల విజయోత్సవ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు భగవద్గీత శ్లోకాల పఠనం, 6 గంటలకు ఐ లవ్ గీత (భగవద్గీతకు సంభందించిన లఘు చిత్ర ప్రదర్శన , 7 గంటలకు గీతా జయంతి (1-12-2025) సందర్భంగా భగవద్గీతపై నిర్వహించిన పరీక్ష పోటీల్లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములు పొందిన వారికి నగదు బహుమతి ప్రధానం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, గౌరవ అతిథిగా విశ్రాంత సంస్కృత ఉపన్యాసకులు డా. పి.టి.జి.వి రంగాచార్యులు హాజర వుతున్నారని కాలనీల వాసులు జాతీయ వాదులు హాజరు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి పర్వ దినాన్ని పురస్కరించుకొని బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ( సమగ్ర శిక్ష) డైరెక్టర్ పి.రాధా రెడ్డి, కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనేషన్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి దంపతులు సికింద్రాబాద్ వెస్ట్ మారేడుపల్లి రోడ్ నంబర్ 4 లో ఉన్న సుబ్రమణ్యస్వామి దేవాలయంలో సుబ్రమణ్య స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ ఈ ఓ గుమ్మడిదల సుధాకర్ ఆ దంపతులకు స్వాగతం పలికి ఘన సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. **అల్లాపూర్, మేజర్ న్యూస్**

# తెలంగాణ సమాజంలో చెరగని ముద్ర అందెశ్రీ

- వెయ్యి మంది విద్యార్థులతో జయజయహే తెలంగాణ గీతా ఆలాపన
- హాజరైన ప్రముఖులు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : తెలంగాణ రాష్ట్ర గీతా రచయిత అందెశ్రీ తెలంగాణ సమాజంలో చెరగని ముద్ర వేసుకున్నారని శాసన మండలి సభ్యుడు బోగారపు దయానంద్ గుప్తా అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సౌజన్యంతో సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత అందెశ్రీకి వెయ్యి మంది చిన్నారులతో సంగీత, నృత్య నీరాజనం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోగారపు దయానంద్ గుప్తా పాల్గొని మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సంఘ సేవకుడు శ్రీశైలం యాదవ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆలోచన విధానాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అందెశ్రీ అని కీర్తించారు. ఆయన అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటన్నారు. భవిష్యత్తులో జరిగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని భౌతిక భౌతికంగా చూడలేకపోయినా ఆత్మ రూపంలో చూస్తారని పేర్కొన్నారు. కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాచారి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణలో కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. అందెశ్రీ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. అద్భుతమైన అక్షర జ్యోతి అందెశ్రీ అని కొనియాడారు. ఆయన పాటలు ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేశారని వివరించారు. సభకు ముందు ప్రముఖ గాయకుడు మిట్టపల్లి సురేందర్ నిర్వహణలో వెయ్యి మంది విద్యార్థులు జయజయహే తెలంగాణ గీతా ఆలాపన చేసి అందెశ్రీకి ఘనంగా నివాళులర్పించారు. సభకు ముందు చిన్నారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంస్థ వ్యవస్థాపకురాలు ఉపద్రష్ట అరుణ అశోక్ స్వాగతం పలికిన కార్యక్రమంలో డిజి హై స్కూల్ కరస్పాండెంట్ కె గణపతి, శ్రేయాస్ ద స్కూల్ కరస్పాండెంట్ జె. రాంబాబు, వశిష్ట గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లోకానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భరత్ కుమార్, శ్రీ గౌతమి స్కూల్ (గాజులరామారం) కరస్పాండెంట్ రవిరాజు, సామాజికవేత్త డాక్టర్ వీర భోగ వసంతరాయులు, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన అవసరం

- మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు
- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అన్యాయాలు, అక్రమాలు, అరాచకాల నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణ కల్పించిందని ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి ఆచార్య నాగేశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం గౌలిదొడ్డి లో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు భారత రాజ్యాంగ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ %+%. రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా ఉండాలని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. రాజ్యాంగంపై గౌర వం కలిగి అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కలిగి అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి అధ్యాపకులు బసవయ్య , సత్యనారాయణ , లింగయ్య , బిక్షమయ్య , కిషోర్ , అంజి , డాక్టర్ లింగరాజు విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ






కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్%-%2025 కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై, ఎంఈఓ వెంకటయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, పిల్లల సమగ్రాభివృద్ధికి క్రీడల ప్రాముఖ్యత అపారమైంది, చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. టగ్ ఆఫ్ వార్, త్రోబాల్, ఖోఖో, క్రికెట్, రన్నింగ్ వంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమ్‌నగర్‌లో ఉత్సాహంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ప్రేమ్‌నగర్‌లోని అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బస్తీ ప్రధాన కార్యదర్శి, జాతీయ యువజన అవార్డు గ్రహీత కే. భగవాన్ దాస్ మాట్లాడుతూ దేశాల మధ్య జరిగే యుద్ధాలు, వర్గ విభేదాలు మనం చూస్తున్నప్పటికీ, భారత రాజ్యాంగం విశిష్టతతో మన దేశంలో అటువంటి పరిస్థితులు లేవని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయం కోసం కృషి చేయాలని, ఇదే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆకాంక్ష అని గుర్తుచేశారు. అనంతరం అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత అందరూ రాజ్యాంగ పట్ల గౌరవం తెలియజేస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు దాసరి విశ్వనాథం, అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడు మున్నా, జై జవాన్ జై కిసాన్ యువజన సంఘం నాయకులు జి. సుధీర్ కుమార్, కే.ఆర్. నర్సింగరావు, జి. బాబురావు, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : సూరారం బాబు జగ్జీవన్ రావ్ అంబేద్కర్ భవన్ లో దళిత ఐక్యవేదిక కమిటీ ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భుదాల అమర్ బాబు, రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవి జై జేమ్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యం ఇచ్చిన అమూల్యమైన వారసత్వం అని అన్నారు. మన దేశాన్ని ఒక్క గూటికి నిలిపేందుకు రాజ్యాంగం అసలైన బలం అని, రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులనే కాదు బాధ్యతలను కూడా గుర్తించి నిర్ధారించిందన్నారు. స్వాతంత్రం తరువాత దేశ నిర్మాణానికి బాటలు వేసిన అంబేద్కర్ వంటి మహానుభావుల త్యాగం వల్లనే ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు దిశగా ప్రస్తావని మొదలైనదన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం ఫార్మాలిటీగా కాకుండా ప్రతి భారత పౌరుడు బాధ్యతగా గుర్తించి ప్రమాణ పూర్వకంగా పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక కమిటీ ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్, మట్ట నరసింహులు, కాటం దేవయ్య, బూర్గు రవి, బి ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వరనగర్ లో కట్టమైసమ్మ ఆలయాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షు డు టి.వెంకటేష్ యాదవ్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హజరైన ఆయనను,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయ అభివృద్ధికి తన వంతుగా 10 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌతంనగర్ డిడివిజన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు ఎండి ఫరీద్, పివీ సత్యనారా యణ, సాయి, విక్కీ, పుష్పలత, పరమేష్, కాలనీవాసులు ప్రవీణ్, శీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి పొందినదని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగం స్వేచ్ఛ (లిబర్టీ ), సమానత్వం (ఈక్వాలిటీ), సోదర భావం (ఫ్రేటర్నిటీ), సామాజిక%-ఆర్థిక-%రాజకీయ న్యాయం (జస్టిస్) వంటి ఉన్నత లక్ష్యాలను ప్రజలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు శాసనసభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు,



మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం ఖురేషి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్,రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు

## ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

### కట్ట మైసమ్మ ఆలయానికి రూ 10000 విరాళం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహకారం అందజేస్తానని గౌతంనగర్ డివిజన్ కార్పొ రేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. బుధవారం న్యూ వెంకటేశ్వర నగర్ లోని కట్ట మైసమ్మ ఆలయాన్ని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆమె, ఆలయ అభివృద్ధి కోసం తన వంతు విరాళంగా 10,000 రూపాయలను అంద జేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ... ఆల యాలు ఆధ్యాత్మిక నిలయాలు అన్నారు. ప్రతి ఒక్కరూ తరుచూ ఆలయాల సందర్శన తో స్వామి వారి ఆశీస్సులతో పాటుగా మాన సిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఆల యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దీనికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ఆలయ అభివృద్ధికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూర్తి సహాయ సహకా రాలు అందజేస్తున్నారని



తెలిపారు.ఎమ్మెల్యే, ఆదేశాలు మేరకు తాను కూడా తన వంతు విరాళం అందజేశానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు, సిద్ధిరాములు అశోక్, రాజా, ఆలయ కమిటీ సభ్యులు ఈ.శ్రీనివాస్, ఏ.రమేష్, ఆర్ ప్రవీణ్, జి.శ్రీనివాస్, కె.రమేష్, ఎం.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఛార్జీలు వెంటనే పెంచాలి : తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : మానవ హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలని తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ ఉమర్, నిత్యానందం డిమాండ్ చేసింది. మానవ హక్కుల కమిషన్ తీర్పు ఆటో డ్రైవర్లకు అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో బుధవారం తిరుమలగిరిలోని ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ మాట్లాడుతూ 11ఏళ్లలో బస్ చార్జీలు 6సార్లు, ప్రభుత్వ ఉద్యోగుల వేత్తనాలు 3సార్లు పేరిగాయని ఎమ్మెల్యేల జీతాలు ఒకేసారి మూడు వందల శాతం పెంచుకోవడం జరిగిందని తెలిపారు. కానీ ఆటో మీటర్ చార్జీలు ఈ 11ఏళ్లలో ఒక్క సారి కూడా పెరగలేదని పేర్కొన్నారు. వివిధ రూపాల్లో అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన పెంచలేదని అన్నారు. ఇటీవల మానవ హక్కుల కమిషన్ లో పిర్యాదు చేయగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ప్రకారం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని తీర్పునిచ్చింది వెల్లడించారు. ఐతే ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆదేశాలను అమలు చేయాలని జనవరి లో ప్రభుత్వంపై వత్తిడి తెద్దామని ఆటో డ్రైవర్లకు పిలుపు నిచ్చారు. అమలు చేసే అవకాశం ఉంటుందని, అనవసరంగా కొన్ని రాజకీయ ప్రేరేపిత సంఘాలు వాళ్ళు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్డు మీదకు తీసుకు వస్తారు. ధర్నాలు చేయిస్తారు, లాఠీ చార్జి చేయిస్తారు అనవసరంగా ఆటో డ్రైవర్లు నష్టపోతారని వెల్లడించారు. కాబట్టి వారి మాటలు విని మోస పోవద్దని ఆటో డ్రైవర్లకు విజ్ఞప్తి చేసారు. తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు మహ్మద్ ఉమర్, ప్రధాన కార్యదర్శి నిత్యానందం శివానంద్, సిటీ అద్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి కిరణ్, నాయకులు హరిబాబు, అబ్దుల్ రవుఫ్, ఖదీర్ కులేడీ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ఆదర్శం : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహే బ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లి కార్జుననగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై అంబేద్క ర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారానే మ దళిత, బడుగు బలహీన వర్గాల వారిలో చైతన్యం వచ్చిందని తద్వారా అన్ని రంగాల్లో వారి అభ్యున్నతి సాధ్యమైందన్నారు.భారత దేశంలో భిన్న మతాలు, కులాలు ఉన్నా అందరూ సమానమేనని, లింగ వివక్షత లేని సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొని యాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరిగిందని, అందుకే అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు, సిద్ధిరాములు, నరహరి రావు, కాలనీవాసులు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా సీతాఫలమండిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు కార్పొరేటర్ సామల హేమ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో పాటు ప్రజాస్వామ్య విలువలను దేశ ప్రజలకు ప్రసాదించిన గొప్ప గ్రంథం భారత రాజ్యాంగం అని ప్రతి పౌరుడికి హక్కులు మాత్రమే కాదు, బాధ్యతలు కూడా గుర్తు చేస్తుందని అన్నారు. ఈ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా యువత రాజ్యాంగ విలువలను అవగాహన చేసుకోవాలని, వాటిని ఆచరణలో పెట్టాలని కోరుతున్నాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి ప్రతి పౌరుడు తన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శైలెందర్, కృష్ణముదిరాజ్, లక్ష్మి, అనిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అర్ధ నగ్నంగా ప్రభుత్వ సిగ్గు తీసిన బీసీ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కామారెడ్డి ఎన్నికల హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా 18 శాతం కూడా దాటని రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీసీ జేఏసీ నేతలు అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. బుధవారం బషీర్బాగ్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ సమీపంలో బీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్ కృష్ణయ్య సూచన మేరకు బీసీ నేతలు చొక్కాలు విప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుకు వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లలో పెద్దపీట వేస్తానన్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తన మాటను నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 46 తో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని బీసీల నడ్డి విరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. 52 శాతం జనాభా ఉన్న బీసీలకు 42 శాతం ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.రూ. 3 వేల కోట్ల కేంద్ర నిధుల కోసం రెండు కోట్ల మంది బీసీల భవిష్యత్తును రాజకీయ సమాధి చేసేందుకు ప్రభుత్వం పూనుకోవడం విచారకరమన్నారు. గ్రామాల వారీగా బీసీలు రోడ్లపైకి వచ్చి తమ నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం జిల్లాలో 460 గ్రామాలు ఉంటే ఒక్కటి బీసీ రిజర్వేషన్ లేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మీద నిలబడుకుంటే స్థానిక ఎన్నికల్లో భూస్థాపితం కాక తప్పదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, ఐక్యవేదిక అధ్యక్షుడు అనంతయ్య, సంక్షేమ సంఘం అధ్యక్షుడు సి. రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, బీసీ ఫ్రంట్ అధ్యక్షుడు గురిగ మల్లేష్ , బిసి యువజన సంఘం అధ్యక్షుడు జిల్లేపల్లి అంజి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మోడీ రాందేవ్, జాతీయ కార్యదర్శి భీమ్రాజ్ ,విద్యార్థి వర్కింగ్ ప్రెసిడెంట్ శివ యాదవ్, రామ్ గోపాల్, లక్ష్మి ,లతా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో స్వయంభు శ్రీ ప్రసన్న బాలాంజనేయ స్వామి సహిత భవాని శంకర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానానికి, శక్తికి ప్రతీక శ్రీ సుబ్రహ్మణ్య స్వామి అని అన్నారు. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, ఆలయ కమిటీ ధర్మకర్త ఎం నారాయణ రావు, జివిఎస్ రావు, రామారావు, ఎల్లయ్య, బి. సురేష్, రమేష్, పాపారావు, నరేష్, సంపత్ విజయ్ శ్రీనివాస్ కాలనీ మహిళలు కాలనీ వాసులు భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి పూజలో పాల్గొన్నారు.

# లులు హైపర్ మార్కెట్‌లో బ్యూటీ ఫెస్ట్






కూకట్ పల్లి మేజర్ న్యూస్,లులు హైపర్ మార్కెట్ లో బ్యూటీ ఫెస్ట్-2025 ఘనంగా ప్రారంభమైంది. మిస్ సుప్రనేషనల్ ఏషియా-2023 ప్రజ్ఞ అయ్యగారి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని హైపర్ మార్కెట్ డీజీఎం విశాల్ కుమార్, లులు యాజమాన్యంతో కలిసి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ఇన్ని రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ ఒకే చోటకు తీసుకువచ్చి అందుబాటులో ఉంచడం గొప్ప విషయమన్నారు. ఈ బ్యూటీ ఫెస్ట్ ఈ నెల 26 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు జరుగుతుందని విశాల్ కుమార్ తెలిపారు. ఫియామా, ఎంగేజ్ ఆధ్వర్యంలో యార్డ్లీ లండన్, వివెల్ బ్రాండ్ల సమర్పణలో ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ బ్రాండ్లకు చెందిన ఉత్పత్తులతో పాటు పాండ్స్, నివియా లాంటి ఇతర దేశ, విదేశీ బ్రాండ్ల ఉత్పత్తులు సైతం వినియోగదారులకు అందుబాటులో ఉంటాయ న్నారు. ఈ సమయంలో కాస్మెటిక్స్, పర్సనల్ కేర్, సౌందర్య ఉత్పత్తులపై 50 శాతం వరకు డిస్కౌంట్ ఉంటుందని పేర్కొన్నారు. ఇదే కాకుండా ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్ ఫ్రైడే ఆఫర్లు ... లులు మాల్, హైపర్ మార్కెట్ లో ఈ నెల రేపటి నుంచి 30వ తేదీ వరకు సూపర్ ఫ్రైడే సేల్ ఉంటుందని బైయింగ్ మేనేజర్ సఫరుద్దీన్ వెల్లడించారు. అన్ని కేటగిరీల్లో ఎంపిక చేసిన ఉత్పత్తులపై 70 శాతం వరకు తగ్గింపు లభిస్తుందని తెలిపారు. అంతే కాకుండా ఓపెన్ బాక్స్, ఇతర ఆఫర్లు కూడా ఉంటాయన్నారు. మాల్ లోని అన్ని స్టోర్లు ఇందులో పాల్గొంటున్నాయని చెప్పారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్యాన్నదానం, శివ స్వాముల పూజా కార్యక్రమాలు, బస ఇతర వసతుల గురించి ఎమ్మెల్యే కు వివరించారు శివ స్వామి సతీష్‌కుమార్‌గౌడ్. శివ గురు స్వామి సేవలను అభినందిస్తు ఆధ్యాత్మిక సేవులు అందిస్తు శివతత్వం విశ్వ వ్యాప్తం చేయడం కోసం శివ గురు స్వామి చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కసిరెడ్డి అభినందించారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

### శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని, ఆ దిశగా శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్ స్టోర్ నిర్వాహకులు ముందుకు సాగాలని కొలిశెట్టి సంజయ్‌కుమార్ సూచించారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి ఎంచుకోవడం ద్వారా ఉన్నతులుగా ఎదగాలన్నారు. బిఎన్‌రెడ్డినగర్ శ్రీ పురం కాలనీ, వినాయక హిల్స్ రోడ్ నెంబర్ 6లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో సంజయ్‌కుమార్ విశిష్ట అతిధిగా పాల్గొని ప్రస్తుతమున్న ఉరుకుల, పరుగుల జీవితంలో శరీరానికి మంచి పౌష్టికారం అందాలంటే డ్రై ఫ్రూట్స్ ఎంతో కీలకమన్నారు. బిఎన్‌రెడ్డినగర్, శ్రీపురం కాలనీ, తిరుమలనగర్, వినాయక హిల్స్, అల్మాస్‌గూడ ప్రాంతాల వాసులకు నాణ్యమైన డ్రై ఫ్రూట్స్‌ను అందించాలనే సంకల్పంతో శ్రీ వారాహి డ్రై ఫ్రూట్స్ స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు స్టోర్ యజమానిక గుండ్లపల్లి శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాముడు, నగేష్, శ్రీను, బాబ్లి తదితరులు పాల్గొన్నారు.

## విలువలను ధ్వంసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్
- ఘనంగా ఆమ్ ఆద్మీ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, సామాజిక న్యాయం వంటి సూత్రాలను బిజెపి ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. ఘనంగా ఆమ్ ఆద్మీ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం లో పార్టీ పతాకాన్ని డాక్టర్ దిడ్డి సుధాకర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కఠినమైన మరియు రాజ్యాంగ విరుద్ధమైన చర్యల ద్వారా బిజెపి ప్రభుత్వం భారత సమాఖ్య నిర్మాణాన్ని నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తోందని ఆరోపించారు.దీని ద్వారా భారతదేశ ఐక్యత మరియు సమగ్రతకు తీవ్ర ముప్పును కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేసారు. భారత రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలనే తమ దీర్ఘకాల ఎజెండాను బిజెపి అనుసరిస్తోందని, ఇందులో భాగంగానే 'లౌకిక' మరియు 'సోషలిస్ట్' అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించిందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ 2012 నవంబర్ 26 న సామాజిక కార్యకర్త అరవింద్ కేజ్రీవాల్ చేత స్థాపించబడిన రాజకీయ పార్టీ అని, అవినీతికి వ్యతిరేకంగా జనలోక్ పాల్ బిల్లు కోసం జరిగిన ప్రజాపోరాటం నుంచి పుట్టిన పార్టీ అని, ఆనాటి నుండి నేటి వరకు ప్రజలపక్షాన పోరాడుతూనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, జస్వత్ రెడ్డి, మజీద్, జావేద్ షరీఫ్, అజీజ్ బేగ్, షాబాజ్, దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, ఎస్.ఎన్. రెడ్డి, డా. మీర్జా, లియాఖత్ ఖాన్, కుత్ బుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే దేవిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పోగుల రాంబాబు, రాజేందర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కాలనీ సభ్యుల సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. ఈ సందర్భంలో కాలనీ సమస్యల గురించి వారితో చర్చించారు. స్పందించి సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు వేణుగోపాల్, విద్యాసాగర్, నూరుద్దిన్, వెంకట్‌రెడ్డి, కోటేశ్వరయ్య, చక్రధర్, వెంకటేష్‌గౌడ్, మూర్తి, శ్రీనివాసులు కాలనీ సభ్యులు శేషారెడ్డి, అనిల్‌కుమార్, రాజన్, వినోద్, రామ్మూర్తిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వేగంగా సిసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని టెలిఫోన్ ఎక్చేంజి ప్రక్కన వీధిలో గుంతలు పడి పాదచారులకు ఇబ్బందికరంగా మారిన రోడ్డు కు నూతనంగా మొదలుపెట్టిన విడి సిసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ / అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్/ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్/,బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ బిజెపి నాయకులతో కలిసి పనులను పర్యవేక్షించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికులు వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అందిన ఫిర్యాదు మేరకు 50 మిటర్ల వెడల్పు విడి సిసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు జరిపిస్తున్నమని అన్నారు.డివిజన్ లో మరికొన్ని చోట్ల కూడా నూతన రోడ్డు నిర్మాణం,ప్యాచ్ వర్క్ పనులను శరవేగంగా జరుతున్నాయని, త్వరలో ఎక్కడ గుంతలు లేని రోడ్లతో గాంధీనగర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ పావని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, దామోదర్,శ్రీకాంత్, పి.నర్సింగ్ రావు,ఆనంద్ రావు, సాయి కుమార్,నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ శాసనసభ్యులుగా ప్రమాణం స్వీకారం చేసిన అనంతరం నవీన్ యాదవ్ ని అభినందించిన యూసుఫ్ గూడ మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్. **జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్**

# భారతదేశంలో తొలి యాంటీ డ్రోన్ పాట్రోల్ వాహనం ఆవిష్కరణ




ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : దేశ సరిహద్దుల భద్రత, పౌరుల ప్రాణరక్షణ లక్ష్యంగా భారతదేశంలోనే తొలిసారిగా పూర్తిగా కదిలే యాంటీ డ్రోన్ పాట్రోల్ వాహనాన్ని ఇంద్రజాల్ డ్రోన్ రక్షణ సంస్థ పరిచయం చేసింది. డ్రోన్‌ల ద్వారా ఎదురయ్యే అక్రమ రవాణా, నిఘా, విధ్వంస ప్రయత్నాలను తక్షణమే గుర్తించి అడ్డుకునే విధంగా ఈ వాహనాన్ని రూపొందించారు. కదులుతున్నప్పుడే డ్రోన్‌లను గుర్తించడం, గమనించడం, నిలువరించడం వంటి కీలక పనులు నిర్వహించగలగడం ఈ వాహన ప్రత్యేకత. ఇప్పటివరకు సాధారణంగా వాహనాలకు అమర్చిన యాంటీ–డ్రోన్ వ్యవస్థలు ఒకచోట నిలిపి ఉంచినప్పుడే పనిచేస్తున్నాయి. అయితే, ఈ కొత్త పాట్రోల్ వాహనం కదులుతున్న సమయంలోనే అప్రమత్తంగా స్పందించేలా రూపొందించడం ద్వారా రక్షణ రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. సరిహద్దు ప్రాంతాలు, నగరాలు, కీలక మౌలిక సదుపాయాల వద్ద డ్రోన్ ముప్పును నిరంతరంగా ఎదుర్కొనే సామర్థ్యం దీనికి ఉంది. ఇటీవల దేశ భద్రతకు ముప్పుగా మారిన రెండు కీలక ఘటనల నేపథ్యంలో ఈ వాహనం అవసరం మరింత స్పష్టమైంది. సరిహద్దుల మీదుగా శత్రుదేశాల మద్దతుతో డ్రోన్‌ల ద్వారా ఆయుధాలు, మత్తుపదార్థాల అక్రమ రవాణా జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది మాత్రమే సరిహద్దు భద్రతా దళాలు వందల సంఖ్యలో విదేశీ డ్రోన్‌లను కూల్చివేయడం ద్వారా, డ్రోన్‌లే అక్రమ రవాణాకు ప్రధాన మార్గంగా మారిన వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఈ పరిస్థితుల దృష్ట్యా, కదిలే, వేగంగా స్పందించే యాంటీ–డ్రోన్ వాహనం దేశానికి అత్యవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే అడ్డుకున్న ప్రతి డ్రోన్, ఒక ప్రాణాన్ని కాపాడినట్టేనని రక్షణ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఇంద్రజాల్ సంస్థ రూపొందించిన 'రేంజర్' పేరుగల ఈ యాంటీ–డ్రోన్ పాట్రోల్ వాహనం కదులుతున్నప్పుడే డ్రోన్‌లను గుర్తించడం, నిరంతర పర్యవేక్షణ, స్వయంచాలకంగా ముప్పును అంచనా వేయడం, తక్షణమే అడ్డుకోవడం వంటి పనులు చేయగలదు. సరిహద్దు రహదారులు, కాలువలు, వ్యవసాయ భూములు, కీలక మౌలిక సదుపాయాలు, జనసాంద్రత ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాల వరకు అంతరాయం లేని భద్రతా కవరేజీని అందించగల సామర్థ్యం దీనికి ఉంది. ఈ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత సైన్యానికి చెందిన విరమణ పొందిన లెఫ్టినెంట్ జనరల్ దేవేంద్ర ప్రతాప్ పాండే మాట్లాడుతూ, "యువతకు నేర ముఠాల నీడ లేని సురక్షితమైన దేశం కావాలి. యాంటీ–డ్రోన్ పాట్రోల్ వాహనం వంటి సాంకేతికతలు కేవలం యంత్రాలు కావు. అవి మన పిల్లలు, రైతులు, దేశ భవిష్యత్తును రక్షించే కవచాలు. ఈ తరహా ఆవిష్కరణలతో దేశ రక్షణ సామర్థ్యం మరింత బలోపేతమవుతోంది" అని అన్నారు. ఈ సందర్భంగా ఇంద్రజాల్ సంస్థ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యనిర్వాహక అధికారి కిరణ్ రాజు మాట్లాడుతూ, "నిలువరించిన ప్రతి డ్రోన్ దేశ భద్రతను బలోపేతం చేసినట్టే. స్వేచ్ఛను, ప్రాణాలను కాపాడటమే మా లక్ష్యం" అని తెలిపారు. యాంటీ–డ్రోన్ పాట్రోల్ వాహనం ద్వారా అక్రమ రవాణా మార్గాలు పూర్తిగా ముగియనున్నాయి. మత్తుపదార్థాలు, అక్రమ ఆయుధాలు దేశంలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడమే కాకుండా, సరిహద్దు గ్రామాల్లో నివసించే రైతులకు భద్రత, గౌరవం తిరిగి తీసుకురావడానికి ఇది దోహదం చేయనుంది. పోలీసు, సరిహద్దు భద్రతా దళాలపై భారం తగ్గి, సమర్థవంతమైన భద్రతా వ్యవస్థ ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దేశ రక్షణ రంగంలో ఇది ఒక చారిత్రక ముందడుగుగా భావిస్తుండగా, డ్రోన్ ముప్పును ఎదుర్కొనే పోరులో భారతదేశానికి ఈ యాంటీ–డ్రోన్ పాట్రోల్ వాహనం కీలక ఆయుధంగా మారనుంది.

# 46వ జీవోను రద్దు చేయాలి

**▶▶ బీసీ ఉద్యమ నేతల హెచ్చరిక ▶▶ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీసీల నిరసన**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగం ఉద్దేశించిన సామాజిక న్యాయం కు వ్యతిరేకంగా బీసీల హక్కులను కాలరాస్తే సహించేది లేదని పలువురు బీసీ ఉద్యమ నేతలు హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పిలుపు మేరకు ఎల్బీనగర్ లో పలువురు బీసీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం ఎల్బీనగర్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వద్ద భారత రాజ్యాంగ ప్రతులను ప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, దురుద్దేశపూర్వకంగా రిజర్వేషన్లను తక్కువ చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు 23 శాతం అమలు చేస్తూ తీసుకుని వచ్చిన 46 వ జీవో ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ బీసీ జెఎసి అధ్యక్షుడు దుస్స యాదగిరి నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ నేతలు బొమ్మ రఘురామ్ నేత, చామకూర రాజు, ఎర్ర మాద వెంకన్న, కెవి గౌడ్, విశ్వనాథుల పుష్పగిరి, ఉపేంద్ర యాదవ్, బొల్లంపల్లి ఆంజనేయులు, తడ్క యాదగిరి, కొండల్ గౌడ్, సింగారం శ్రీనివాస్, లింగేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు

**జనప్రియ అప్ స్కేల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.క్రాంతి కిరణ్ రెడ్డి**



హిమాయత్‌నగర్,మేజర్ న్యూస్ : అందరికీ అందుబాటు ధరల్లో ఉండే గృహ సముదాయాల నిర్మాణాలు మొదలు పెట్టామని జనప్రియ అప్ స్కేల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.క్రాంతి కిరణ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనప్రియ అంటేనే నమ్మకం అని, నాలుగు దశాబ్దాల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. నమ్మకమైన సేవలకు కేరాఫ్ గా 40 ఏళ్లు పూర్తి చేసుకుని, 40 వేల ఫ్లాట్లు నిర్మించిన సందర్భంగా నగరంలోని లోని జేఆర్సీ కన్వెన్షన్ లో 40వ వార్షికోత్సవ వేడుకలతో పాటు తన తండ్రి, మెంటర్, జనప్రియ అప్ స్కేల్ ఫౌండర్ ఛైర్మన్ కె.రవీందర్ రెడ్డి 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రముఖ సింగర్ రేవంత్ పాల్గొని అహుతులను అల్లరించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ప్రాజెక్టులు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డిపై స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశంసలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తో కలిసి శాసనసభలో స్పీకర్ ఛాంబర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రవీణ్ రెడ్డి చేసిన పోరాటాలను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గుర్తుచేస్తూ ప్రశంసలు కురిపించారు. తాను తెరాస పార్టీ పై చేసిన ధర్నాలు ర్యాలీలు ప్రజా సమస్యలపై పోరాటాలను అక్కడ ఉన్న అందరి ముందు ప్రత్యేకంగా గుర్తుచేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల కోసం పనిచేస్తూ పార్టీకి మరింత బలం చేకూర్చాలని స్పీకర్ ఆశీర్వదించినట్లు తెలిపారు. నాయకుల ప్రోత్సాహము కార్యకర్తలపై ఉంటే ఉత్సాహంగ పని చేస్తామని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు.

# అనువర్తిత గణితంలో శ్రీనివాసరెడ్డికి పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. న్యూటోనియన్ కాని ద్రవాలలో వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రవాహ సమస్యల సంఖ్యా విశ్లేషణపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవర్ధన్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి అధ్యయనం వివిధ ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో ముఖ్యమైన అనువర్తనాలను కలిగి ఉన్న న్యూటోనియన్ కాని ద్రవాల సంక్లిష్ట ప్రవర్తనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క దృఢమైన నిబద్ధతను ప్రస్ఫుటిస్తోందన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై బీసీ కమిషన్ సీరియస్ నివేదికలపై అధికారుల విచారణ



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : తెలంగాణ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న వెనుకబడిన తరగతుల ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ సుదీర్ఘ విచారణ చేపట్టింది. ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి కమిషన్ అధ్యక్షుడు జి. నిరంజన్ అధ్యక్షత వహించారు. ఈ విచారణలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, సభ్య కార్యదర్శి బాల మాయ దేవి (భారత పరిపాలనా సేవ అధికారి) పాల్గొన్నారు. తెలంగాణ విద్యుత్ వెనుకబడిన తరగతుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ సమస్యలను గతంలో కమిషన్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో, తెలంగాణ విద్యుత్ ప్రసరణ సంస్థ, తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ, తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ, తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థల నుంచి పది రోజులలో సమగ్ర నివేదిక ఇవ్వాలని కమిషన్ ఇప్పటికే కోరింది.

అయితే రెండు నెలలు గడిచినా సంబంధిత నివేదికలు సమర్పించకపోవడాన్ని నవంబర్ 17న జరిగిన సమావేశంలో కమిషన్ తీవ్రంగా పరిగణించింది. దీంతో సంబంధిత ఉన్నతాధికారులు కమిషన్ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఆ మేరకు విచారణకు నాలుగు విద్యుత్ సంస్థలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై తమ నివేదికలను సమర్పించి పలు అంశాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జి. నిరంజన్ మాట్లాడుతూ, విద్యుత్ సంస్థల కార్యాలయాల్లో వెనుకబడిన తరగతుల సెల్ ఏర్పాటు అంశంపై వారం రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. కమిషన్ పంపిన లేఖలకు సమయానికి స్పందించకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థలు సమర్పించిన నివేదికలను సమగ్రంగా అధ్యయనం చేసిన అనంతరం అవసరమైతే కమిషన్ స్వయంగా విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి విచారణ చేపడుతుందని అధ్యక్షుడు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ప్రతి విద్యుత్ సంస్థ తరఫున సమన్వయకర్తలను నియమించాలని అధికారులకు సూచించారు.



జంట నగరాలలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ సుబ్రమణ్య స్వామి జన్మదినం సందర్భంగా ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష అభిషేకములు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# అరుంధతి ఆస్పత్రిలో ఉచిత వైద్య సేవలను వినియోగించుకోండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు అరుంధతి ఆస్పత్రి అందజేస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. తన తల్లి పేరిట దుండిగల్‌లో ఏర్పాటు చేసిన అరుంధతి ఆస్పత్రిని బుధవారం ఎమ్మెల్యే, నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, బీఆ రఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తమ ఆసుపత్రికి వచ్చి, ఇక్కడ ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను వినియోగించు కుంటారని తెలిపారు. అత్యాధునిక సౌకర్యా లతో, పేద ప్రజలకు పూర్తిగా ఉచితంగా వైద్య సేవలు అందించడం అరుంధతి ఆస్పత్రి ప్రత్యేకతని ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్పొ రేటర్ లు, నాయకులు ఇక్కడ అందుతున్న వైద్య సేవలను కొనియాడారు. మల్కాజిగిరి ప్రజలు ఈ ఆసుపత్రిలో అందుతున్న సేవల ను ఉపయోగించుకోవాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్వాల్, వెంక టాపురం డివిజన్ల కార్పొరేటర్లు చింతలశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, మోనార్ భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, మేకల రాముయాదవ్, జీకే హనుమంత రావు, జేపీసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమే ష్, మండలి చిన్నయాదవ్,హేమంత్ పటేల్, గౌలీకర్ దినేష్, నవాబ్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ ఎస్ ఎస్, ఎన్సిసి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి ఇందిర మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు ప్రపంచంలోని ఎన్నో దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన దేశ పరిస్థితులకు తగిన విధంగా గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని దాని ద్వారానే మనమందరం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, హక్కులను పొందుతున్నామని వివరించారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా. డి.శ్రీపతి నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలలోకెల్లా మన రాజ్యాంగం విశిష్టమైనదని దానిలో ఉన్న అన్ని విషయాలను అందరూ తెలుసుకోవాలని, దాని యొక్క విలువలను, విశిష్టతను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్ రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ డా.బి.నరసింహ, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డా.డి.మధు, ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఇ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ డా. ధనరాజ్, అధ్యాపకులు డా. వి. నాగరాజు, డా. ఎస్. సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ నాగేంద్ర, డా. వి .గీతా నాయక్, డా. పి. రమాదేవి డా.డి.మాక్ల, డా. వెంకటేశ్వర్లు, డా. అపర్ణ చతుర్వేది, డా. బాల నరసింహ, డా. అవేస్, డా.వి. శేఖర్, డా .వెంకటలక్ష్మి డా.శశిధర్, యాదయ్య, మహబూబ్, నరసింహ, ప్రవీణ్, బాల, లైబ్రేరియన్ డా. ఏ .దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ డా.కె. అనిత, ఏవో జయలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేష్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఎన్నికను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిసెంబరు,7న జరిగే మహేష్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఎన్నికను పకడ్బందిగా నిర్వహించాలని సంబంధిత అధికారులను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోగల సరోజినీదేవి వనితా మహావిద్యాలయం,కమలా నెహ్రూ పాలిటెక్నిక్ విభాగంలోగల పలు గదులను సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ,డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు,7న నిర్వహించనున్న ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందిగా ఉండాలని,సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్లాక్‌లవారిగా బారికేటింగ్‌ను చేపట్టాలని,అన్ని కేంద్రాలవద్ద త్రాగునీరు,నిరంతరం విద్యుత్ ఉండేలా చూడాలని,సెల్‌ఫోన్స్,పెన్నులు ఇతర వస్తువులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాన్ని దూరంగా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను సూచించారు. కమలా నెహ్రూ పాలిటెక్నిక్ విభాగంలోని స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ హాల్ పక్కనే ఉండేటట్లు,ఏర్పాట్లు ఉండాలన్నారు. పోలింగ్ రోజున ఇన్–అవుట్ ఎంట్రన్స్ గేట్లు మాత్రమే ఉపయోగించాలని,మిగిలినవి మూసివేయాలని ఆమె సూచించారు. సీనియర్ సిటిజెన్లకు ఎన్నికల రోజున ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పి.ఓ.,ఎ.పి.ఓ.లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని సత్వరమే నిర్వహించాలన్నారు. తదుపరి రెండు భవనాల్లో గదులను,పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు ఏర్పాట్లపై దిశా,నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ,డి.సి.ఓ. ప్రసన్న,ఎ.సి.పి. ప్రవీణ్‌కుమార్,నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్‌తోపాటు సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన అలనాటి సినీ సంగీత విభావరి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26: ప్రముఖ సుస్వర వాహిని సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం నివాళిగా అర్పిస్తూ.. ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన కొన్ని అరుదైన మాధుర్య ప్రధాన పాటలను ఎంచుకొని స్వర నివాళి పేరిట సినీ సంగీత విభావరి రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు అమీన్ పాషా నిర్వహణలో సినీ నేపథ్య గాయనీమణులు గాయత్రి నారాయణన్ , కుమారి నాదప్రియ, శారద రాజా సినీ గీతాలు ఆలకించి మాధుర్యంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. సీనియర్ గాయకులు డి.మిత్ర , జూనియర్ బాలసుబ్రమణ్యంగా పేరుగాంచిన అమీన్ పాషా కలిసి బాలు, ఘంటసాల పాడిన ప్రతి రాత్రి.. వసంత రాత్రి.. ఎన్నాళ్లో వేచిన ఉదయం పాటలను అద్భుతంగా ఆలపించారు. అనంతరం డి. మిత్రకు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా రమాదేవి తన సహకారాన్ని అందించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ సినీగేయ రచయిత, కవి మౌనశ్రీ మల్లిక్ వ్యవహరించారు.

# గన్‌పార్క్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, నేడు తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ (లిబర్టీ ) సమానత్వం (ఈక్వాలిటీ ) తో జీవిస్తున్నారంటే, అది మొదటగా తెలంగాణ తల్లికి మరియు తెలంగాణ ఉద్యమానికి ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల ఫలితమేనని పేర్కొన్నారు. గౌరవం %ఽ% ధర్మం: తెలంగాణ కోసం పోరాడిన వీరులకు నమస్కరించ ˘డం తన పట్ల ఉన్న గౌరవం మరియు తన ధర్మం అని ఆయన తెలిపారు. అవిస్మరణీయ త్యాగాలు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి తమ ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేనివి అని అన్నారు. లక్ష్యం: అమరవీరుల ఆశయా లకు అనుగుణంగా ప్రజల అభ్యున్నతే తన అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

# ఆలయం ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్స వంలో నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2 లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి వీరారెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీటవేసి వారి సంక్షేమానికి అవిరళంగా కృషి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీటం వేసి,వారి సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తూ అవిరళంగా కృషి చేస్తుందని రాష్ట్ర ఏస్సీ,ఏస్టీ,దివ్యాంగులు,వయో వృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం-2025ను పురస్కరించుకుని బుధవారం బంజారహిల్స్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా నేడు రాష్ట్రంలోని 13 జిల్లాలో వృద్ధ ఆశ్రమాలను ఏర్పాటు చేశామని, మిగతావి వివిధ దశలలో పూర్తి చేస్తామని, తల్లిదండ్రులు,వయో వృద్ధుల పోషణసంక్షేమ చట్టం-2007 ప్రకారంగా ప్రతి జిల్లాలో మెయింటెనెన్స్ ట్రిబ్యూనళ్లు,అప్పీలేట్ ట్రిబున్లను ఏర్పాటు చేశామన్నారు. వయో వృద్దుల సంక్షేమంకోసం రాష్ట్ర స్థాయి కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తామని, త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 37 డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వయో వృద్ధుల కోరకు ఈనెల 12వ తేదినుంచి 19వ తేదివరకు వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో చైర్మన్ ముత్తినేని వీరయ్య,అనితా రామచంద్రన్,బి. శైలజ,రాష్ట్ర స్థాయి అధికారులు,వివిధ వయో వృద్ధుల సంఘాల ప్రతినిధులు,1500 మంది వయో వృద్ధులు,ఆయా జిల్లాల్లోగల స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్లు, ఎస్.పి.లు, జిల్లా అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐ.ఏ.ఎస్./ఐ.పి.ఎస్.అధికారిగా చెలామణి అవుతున్న నకిలీ మోసగాడిని అరెస్టు చేసిన ఫిల్మ్‌నగర్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తాను ఐ.ఏ.ఎస్.,ఐ.పి.ఎస్.,ఎన్.ఐ.ఏ. అధికారినంటూ పలువురు అమాయకులను నిండా మోసగించి, తప్పించుకుంటూ తిరుగుతున్న నకిలీ ఐ.ఎ.ఎస్. ,ఐ.పి.ఎస్.,ఎన్.ఐ.ఏ. అధికారిని ఫిల్మ్‌నగర్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి, నకిలీ అధికారి పాత్రను పోషించిన ప్రధాన నిందితుడిని బుధవారంర అరెస్టు చేశారు. ఇతనికి అండగా నిలిచిన ఇద్దరు బాడీగార్డులకోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీనివాసులు తెలిపారు. నిందితుడు బత్తిని శశికాంత్ ఏకంగా నకిలీ గుర్తింపు కార్డులు,విజిటింగ్ కార్డులు,మొబైల్ ఫోన్లు,వాకీ-టాకీ,ఫేక్ ఐడి కార్డులను సొంతంగా ముద్రించుకుని,అమాయకులను భయపెట్టడం,బెదిరించడం,వేధించడంవంటి వాటికి పాల్పడుతూ,పలువురు అమాయకులనుంచి అందినకాడికి డబ్బులు దండుకుని, తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందనివారివద్దనుచి మొబైల్ ఫోన్లు,సిమ్ కార్డులు,వాకీ-టాకీలు,ఫేక్ ఐ.డి. కార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెస్ట్ జోన్ డి.సి.పి. శ్రీనివాసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం వెస్ట్ జోన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులకు ఆయన వివరించారు. గోల్డ్ జిమ్ ట్రస్ట్ ఎం.డి. అలీ హాసన్‌కు టిఎస్ఐఐసిలో భూమిని కేటాయించినట్లు నకిలీ అలాట్‌మెంట్ లెటర్‌ను అందజేసి,అతనివద్దనుంచి ఏకంగా పదిన్నర లక్షలమేరకు డబ్బులు దండుకుని నిండా మోసగించడంతో,బాధితుడు ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బత్తిని శశికాంత్‌మీద ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బత్తిని శశికాంత్ పలువురు అమాయకులవద్దనుంచి భారీగా డబ్బులు దండుకుని నిండా మోసగించాడని డి.సి.పి. తెలిపారు. బాధితుడి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న తమ పోలీసులు రంగంలోకి దిగి, షేక్‌పేట్‌కు చెందిన ఏ-1 బత్తినిశశికాంత్ (39),ఏ-2 ప్రవీణ్‌కుమార్,ఏ-3 విమల్ వీరిద్దరు బాడీగార్డుగా విధులు నిర్వహిస్తున్న వీరిని మీద పూర్తి నిఘా ఉంచడం జరిగిందని, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారంమేరకు బత్తిని శశికాంత్‌ను అరెస్టు చేయడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఇతనికి అండగా నిలిచిన ఇద్దరు బాడీ గార్డు నిందితుల ఆచూకీకోసం తమ పోలీసు తీవ్రంగా గాలిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు.

## అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్రానికి భారతదేశపు తొలి టైటానియం ఆర్కిటెక్చరల్, ఇన్‌స్టాలేషన్‌ను అందించిన మిధాని



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన రక్షణ ప్రభుత్వ రంగ సంస్థ మిశ్ర ధాతు నిగమ్లిమిటెడ్ (మిధాని), అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్రానికి గణనీయమైన సహకారాన్ని అందించినట్లు గర్వంగా ప్రకటించింది. ఆలయ సము దాయం లోని ప్రదక్షిణ కారిడార్ కోసం ప్రత్యేకంగా ఇంజనీరింగ్ చేసిన టైటానియం కిటికీలను (మొత్తం 31 సంఖ్యలు) మిధాని తయారు చేసి సరఫరా చేసింది. గత నాలుగు దశాబ్దాలుగా మిధాని వ్యూహాత్మక అనువర్తనాల కోసం టైటానియం మిశ్రమాలను సరఫరా చేస్తూ ఉన్నప్పటికీ, నిర్మాణ రంగంలో టైటానియం వినియోగం ఇదే మొదటిసారి. ఈ మైలురాయితో, ఒక ప్రధాన వారసత్వ స్మారక కట్టడంలో నిర్మాణ పదార్థంగా టైటానియంను అమర్చిన భారతదేశపు తొలి సంస్థగా మిధాని నిలిచింది.టైటానియం ఎందుకు? : టైటానియం తన అసాధారణ బలం-బరువు నిష్పత్తి, తుప్పు నిరోధకత మరియు దీర్ఘాయువు కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందింది. వాతావరణ మార్పులు, తేమ, రసాయన ప్రభావం వంటి క్షీణతల పట్ల దాని సహజ నిరోధకత కారణంగా శతాబ్దాల పాటు నిలిచే బహిరంగ నిర్మాణాలకు ఇది అత్యుత్తమ పదార్థంగా భావించబడింది. ఆలయ నిర్మాణ అంశాల్లో టైటానియంను అనుసంధానించడం ద్వారా, ఈ ప్రాజెక్టు అత్యుత్తమ మన్నిక, కనిష్ట నిర్వహణ అవసరం, శ్రీ రామమందిరం యొక్క పవిత్రతకు తగిన శాశ్వత సౌందర్యం వంటి లక్షణాలను సాధించింది.

అధునాతన స్వదేశీ తయారీ: మిధాని, అత్యాధునిక స్వదేశీ సాంకేతికతను ఉపయోగించి టైటానియం విండోలను తయారు చేసింది. తయారీ దశల్లో ఇవి ఉన్నాయి: టైటానియం ప్రాథమిక %ఆ% ద్వితీయ ద్రవీభవనం %-% వాక్యూమ్ ఆర్క్ మెల్టింగ్, ఫోర్జింగ్, వైడ్ ప్లేట్ మిల్‌తో హాట్ రోలింగ్.

వాటర్ జెట్ కటింగ్ %-% మెటలర్జికల్ సమగ్రతను కాపాడుతూ సంక్లిష్ట నమూనాలు ఖచ్చితంగా కత్తిరించడం. సంపూర్ణ టి ఎన్ టి మ్యాచింగ్ %-% ప్రతి ప్యానెల్‌కు ఖచ్చితత్వం, ఏకరూపత త్రిమితీయ దృశ్య ఆకర్షణను కలిగించే ఉపరితల ముగింపు. ప్రత్యేక ఫ్యాబ్రికేషన్ %ఆ% యానోడైజేషన్ %-% దీర్ఘకాలిక తుప్పు నిరోధకతను అందిస్తూ, ఆలయ నిర్మాణానికి తగిన విశిష్ట బంగారు వర్ణాన్ని రూపొందించడం.అన్ని భాగాలు దేశీయంగా రూపకల్పన, ఇంజనీరింగ్, మరియు తయారీ చేయబడ్డాయి. ఇది అధునాతన పదార్థాలు ఖచ్చిత తయారీలో భారతదేశం సాధించిన సాంకేతిక సామర్థ్యాన్ని ప్రతిబింబించింది.అయోధ్యలో సంస్థాపన: టైటానియం విండోలను ప్రదక్షిణ కారిడార్ నిర్మాణంలో సజావుగా అమర్చారు. వాటి తేలికపాటి అయినా అత్యంత బలమైన నిర్మాణం కారణంగా సంస్థాపన సురక్షితంగా మరియు సులభంగా పూర్తయింది. ఇవి ఆలయ సాంప్రదాయ రూపకల్పనతో సౌందర్యపరంగా ఏకమవుతూ, ఆధునిక ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రతిఫలించాయి.జాతీయ గర్వం యొక్క క్షణం: మిధాని చేసిన ఈ సహకారం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల పట్ల భారతదేశం కలిగిన నిబద్ధతను ప్రతిబింబించింది. రామమందిరంలో టైటానియం వినియోగం వారసత్వం, శాస్త్రం ఆవిష్కరణల యొక్క అసాధారణ కలయికగా నిలిచింది.

## శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మాజీ మేయర్, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం ఛైర్మెన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా 12వ డివిజన్ ఇందిరమ్మ కాలని ఫేస్ 2లో శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, శిఖర ప్రతిష్ఠా మహోత్సవం వేడుకలలో భాగంగా శివ లింగం ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, మాజీ మేయర్ కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగిన పద్మానగర్ ఫేజ్2



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పద్మా నగర్ ఫేజ్ -2లో అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగింది. బుధవారం సాయంత్రం 131 కుబ్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ -2 లో అరుణ్ గురుస్వామి కరకములముచే గురుస్వామి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిహర పుత్ర అయ్యప్ప శరణు ధర్మ స్థాపనకు, ధర్మ పరిరక్షణకు మార్గమని, స్వామి వారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సత్యనారాయణ యాదవ్, రమణా రెడ్డి, రాజు యాదవ్, రమ్మీ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

### బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26):భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, యువ నాయకులు డా. మల్లారెడ్డి వైభవ్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మన స్వతంత్ర భారతదేశంలో అన్ని వర్గాలు స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నారంటే అందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే కారణమన్నారు. పేద ప్రజల హక్కులను పరిరక్షించడంలో రాజ్యాంగం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 2సంవత్సరాల 11నెలల 18రోజులు ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రచించారని, తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించారని తెలిపారు. భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి, మేధస్సు మరువలేనిదన్నారు. భారతరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నప్పు ప్రవీణ్, బీజేపీ నాయకులు శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్‌రెడ్డి, గణేష్, మిట్టు తదితరులు ఉన్నారు.

## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్

### ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దక్షిణాసియా లోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్ ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ప్రారంబించారు. నవంబర్ 25 నుంచి మూడు రోజులపాటు హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎగ్జిబిషన్ కు హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, పౌల్ట్రీ ఎగ్జిబిషన్ ముఖ్యంగా యువతకు ఉద్యోగాలు లేని సమయంలో ఇలాంటి పౌల్ట్రీ ఎగ్జిబిషన్ నిర్వహించడం ద్వారా ఔత్సాహికులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని, భవిష్యత్లో పౌల్ట్రీ పరిశ్రమకు మంచి ఆదరణ లభిస్తుందని గుడ్లు, చికెన్ ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. పౌల్ట్రీ రైతులు ఉపయోగపడే అధునాతన టెక్నాలజీ నీ ఉపయోగించి తక్కువ సమయంలో శ్రమ లేకుండా వాడే విధంగా దాన మిషన్లు , గుడ్లను తీసుకోవడం ఉపయోగించే అదునిక పరికరాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయి ఈ అవకాశాన్ని యువత అందిపుచుకోవాలని అన్నారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయం వ్యవసాయేతర పరిశ్రమలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఫార్మా, సీడ్, వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశంలో ముందు వరుసలో ఉండాలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ, వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు దారితీస్తూ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో ను "వన్ నేషన్ వన్ ఎక్స్పో" అనే దూరదృష్టి ఉన్న థీమ్ కింద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 25న నోవోటెల్ లో నాలెడ్జ్ డే తో ఈ ఈవెంట్ మొదలైందని దీనికి ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్లో 1,500కి పైగా ప్రతినిధులు, 7కు పైగా అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారు,సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్ ,పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉంది అన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10% వృద్ధి చెందుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ, పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని అన్నారు. వికసిత్ భారత్ దిశగా, భారత పౌల్ట్రీ రంగం గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలనే సంకల్పంతో ఐపీఇఎంఏ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్స్, 40,000 కుపైగా సందర్శకులు పాల్గొంటారని తెలిపారు. 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక ఎగ్జిబిషన్ స్పేస్‌లో బ్రీడింగ్, హాచరీ ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ వంటి తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ ఇండియా ట్రెజరర్ శ్రీకాంత్, చక్రధర్ రావు, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, దేశ విదేశాలనుండి పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

# 8 ఏళ్ల బాలుడికి కిడ్నీ నిండా రాళ్లు

**–ఒకే సిటింగ్‌లో తొలగించిన ఏఐఎన్‌యూ వైద్యులు**
**- పిల్లల్లో పెరుగుతున్న కిడ్నీ రాళ్ల సమస్య**
**- తగినంత నీళ్లు తాగకపోవడమే ప్రధాన కారణం**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇటీవలి కాలంలో చిన్న పిల్లల్లో, ఇంకా చెప్పాలంటే చివరకు నవజాత శిశువుల్లో కూడా కిడ్నీ రాళ్ల సమస్య కనిపిస్తోంది. ప్రధానంగా కొంత పెద్ద పిల్లలు తగినంత నీళ్లు తాగకపోవడం, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారాలు తీసుకోవడం లాంటివి ఇందుకు కారణాలవుతున్నాయి. మరీ చిన్నపిల్లల్లో అయితే మెటబాలిక్ కారణాల వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడుతున్నాయి. ఆహారపు అలవాట్లలో మార్పులు, ఊబకాయం, పర్యావరణ కారణాల వల్ల కూడా ఇవి ఏర్పడుతున్నాయి. ఆహారంలో ఉప్పు వాడకం, తీపి పానీయాలు తగ్గించాలి. తాజాగా వరంగల్ ప్రాంతానికి చెందిన ఎనిమిదేళ్ల బాలుడికి ఎడమవైపు కిడ్నీ నిండా రాళ్లు ఏర్పడడంతో అతడిని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కు ఆ బాలుడిని తీసుకొచ్చారు. ఇక్కడ వైద్యులు విజయవంతంగా మొత్తం రాళ్లన్నింటినీ తొలగించి, బాలుడికి ఊరట కల్పించారు. తొలుత ఆ అబ్బాయికి విపరీతమైన కడుపునొప్పి,జ్వరం ఉండడం తో అది కిడ్నీలో రాళ్ల సమస్యేనని గుర్తించి ఈ చికిత్స చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు, పిల్లల్లో కిడ్నీ రాళ్ల సమస్యల గురించి ఏఐఎన్‌యూకు చెందిన కన్సల్టెంట్ పీడియాట్రిక్, ట్రాన్సిషనల్ యూరాలజిస్ట్ డాక్టర్ పి.అశ్విన్ శేఖర్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "బాలుడిని ఇక్కడకు తీసుకురాగానే సమస్యను గుర్తించి, పెర్క్యుటేనియస్ నెఫ్రో లితోటమీ (పీసీఎన్‌ఎల్) చేయాలని నిర్ణయించాం. ఇందులోభాగంగా వీపు భాగంలో చిన్న రంధ్రం చేసి, నెఫ్రోస్కోప్ ద్వారా కిడ్నీలోకి వెళ్లి ఎక్కువ నొప్పి లేకుండా రాళ్లను తొలగించాం. సంప్రదాయ శస్త్రచికిత్సల కంటే ఇందులో త్వరగా కోలుకుంటారు. దీనివల్ల ఆస్పత్రిలో ఉండాల్సిన సమయం తగ్గుతుంది.
కిడ్నీలో రాళ్ల సమస్య ఇంతకుముందు పెద్దవారిలోనే కనిపించేది. ఇప్పుడు పిల్లల్లో కూడా ఎక్కువగా వస్తోంది. ఎవరైనా సరే రోజూ తగినంత నీళ్లు తాగాలి. ఎన్ని తాగాం అన్నదాని కంటే, ఎంత మూత్రం వస్తోందన్నది ముఖ్యం. రోజుకు కనీసం లీటరున్నర మూత్రం పోయేలా నీళ్లు తాగాలి. అలా తాగకపోతే మూత్రం చిక్కబడుతుంది. అదే కిడ్నీలో రాళ్లు ఏర్పడడానికి సూచిక. పిల్లల్లో కిడ్నీరాళ్ల తొలగింపు చాలా జాగ్రత్తగా, కచ్చితత్వంతో చేయాలి. అత్యాధునిక టెక్నిక్‌లు ఉపయోగించడం ద్వారా ఈ కేసులో విజయం సాధించాం. ఇందులో ఒక పెద్దరాయి, మరికొన్ని చిన్నరాళ్లు అన్నింటినీ ఒకే సిటింగ్‌లో తొలగించాం. సాధారణంగా పెద్దరాళ్ల తొలగింపునకు 2-3 సిటింగ్‌లు అవసరం అవుతాయి. కానీ పీసీఎన్‌ఎల్ తరహాలో అయితే పెద్ద, సంక్లిష్టమైన రాళ్లనూ తొలగించగలం.



తెలంగాణలో కిడ్నీ రాళ్లు, కిడ్నీ వ్యాధులు ఎక్కువ వుతున్నాయి. ఇది ప్రమాదకరంగా పెరుగుతోంది. ముఖ్యంగా వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడం, నీళ్లు తాగినా చెమటరూపంలో పోవడంతో తగినంత మూత్రం విడుదల కాక ఈ సమస్య వస్తోంది. మన దేశంలోనే అత్యధికంగా క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) కేసులు తెలంగాణలో 6.2% ఉన్నాయి. గడిచిన 15-20 ఏళ్లలో పిల్లలకు కిడ్నీల్లో రాళ్ల సమస్య రెట్టింపు నుంచి నాలుగు రెట్లు అయ్యింది. పిల్లల్లో కిడ్నీ రాళ్లు ఏర్పడినప్పుడు.. నెల, రెండు నెలల తర్వాత మెటబాలిక్ సమస్యలేమైనా ఉన్నాయేమో పరీక్షించాలి. ఇందుకు 24 గంటల యూరిన్ మెటబాలిక్ పరీక్షలు, సీరం కెమిస్ట్రీలు చూసుకోవాలి. కొన్ని కేసుల్లో జన్యుపరమైన సమస్యల వల్ల ఇవి వస్తున్నాయి. చాలా వరకు మాత్రం నివారించదగ్గ కారణాలే ఉంటున్నందున మన జాగ్రత్తలు చాలా ముఖ్యం" అని డాక్టర్ అశ్విన్ శేఖర్ వివరించారు.

## అమర రాజా స్కిల్స్ డెవలప్‌మెంట్ సెంటర్ తొలి బ్యాచ్ విజయవంతం - 98.85% ప్లేస్‌మెంట్స్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:అమర రాజా గ్రూప్ ఏర్పాటు చేసిన అమర రాజా స్కిల్స్ డెవలప్‌మెంట్ సెంటర్ తన తొలి వ్యాలెడిక్టరీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమంలో 98 మందికి పైగా యువతులు వివిధ టెక్నికల్ రంగాల్లో శిక్షణ పూర్తిచేసి, 98.85% ప్లేస్‌మెంట్ సాధించడం విశేషం. 2025 ఆగస్టు 10న ప్రారంభమైన ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో హ్వాక్ , ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రికల్, ఈవి సర్వీసింగ్, ఈ-బ్యాటరీ టెక్నాలజీ వంటి విభాగాల్లో శిక్షణ ఇవ్వబడింది. పేద నేపథ్యం నుంచి వచ్చిన 10వ / 12వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా నైపుణ్యాన్ని అందించడం ఈ ప్రోగ్రామ్ ప్రత్యేకత. క్లాస్‌రూమ్ ట్రైనింగ్‌తో పాటు, టెక్నికల్ ప్రాక్టికల్స్, ఇండస్ట్రీ విజిట్స్, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో కూడా శిక్షణ ఇవ్వబడింది. యువత స్వావలంబన, ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని అమర రాజా గ్రూప్ సీసీఆర్ ప్రధానులు మధుసూదన్ గారు, ఇతర అధికారులు కలిసి విజయవంతంగా నిర్వహించారు.

## కాలనీలలో అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరిలో నూతనంగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హనుమాన్ వ్యాయామశాల వద్ద రూ 10 లక్షలు రూపాయలతో పార్క్, బోరెవెల్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం శివపురికాలనీలో వేస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు 70 మీటర్ల మేర భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరగా, స్పందించిన కార్పొరేటర్ ఆ పనులు చేపట్టాలని సంబంధిత అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహె చ్ఎంసీ ఏఈ నవీన్, వాటర్ వర్క్స్ ఏఈ నవీన్, రమేష్, అజయ్, కాలనీ వాసులు జ్ఞానేశ్వర్, రాంచందర్, బాలకృష్ణ, జైకృష్ణ, హరిబాబు, శివ, శ్రీనివాస్, నాని, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి దీక్షా దివాస్ ప్రాముఖ్యతను తెలియజేయాలి



దుండిగల్ మేజర్ న్యూస్ : నేటి తరానికి దీక్షా దివాస్ ప్రాముఖ్యతను తెలియజేయాలని దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని తెలంగాణ భవన్ లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతంపై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్య మస్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా, జీహెచ్ఎంసీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యానికి పునాది రాజ్యాంగ దినోత్సవం

### బాలానగర్ సీఐ నర్సింహరాజు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్:భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వేసిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారని సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎమ్ అరుణజ్యోతి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున 1949, నవంబర్ 26వ తేదీన, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని గర్వంగా తెలిపారు, దీని రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా. బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షత వహించిన ముసాయిదా కమిటీ, ప్రపంచంలోనే అతి పొడవైన లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిందని.. ఇందులో 395 ఆర్టికల్స్, 22 భాగాలు, మరియు 12 షెడ్యూల్స్ ఉన్నాయన్నారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను పునరుద్ఘాటించడంతోపాటు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలను నొక్కిచెప్పారు. **సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన..** ఇటీవల సైబర్‌నేరాలు అధిక మయ్యాయని, ప్రస్తుతం మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్



నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టేందుకు ప్రజలు సైబర్ నేరగాళ్ల చెప్పిన మాటలు నమ్మవద్దని, వెంటనే పోలీసులను సంప్రదించి సహకరించాలన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అరుణజ్యోతి తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల ముంపు బాధలకు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ గణేష్ నగర్ కాల నీ ఫేస్ వన్ లో బుధవారం స్మార్ట్ వాటర్ ట్రైన్ లైన్, డ్రైనేజీ, సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు రోడ్డు రవాణా శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్ల వంపు సమస్యకు చెక్ పెట్టినట్టేనని అన్నారు. అనంతరం కాలనీవాసులు పనులు ప్రారంభించినందుకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, మౌలానా బాబా, సతీష్ చంద్, శ్రీను, ప్రకాష్, సురేష్ గౌడ్, గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'యంగ్‌గా అనుభూతి చెందండి, యంగ్‌గా కనిపించండి : ఒలివా క్లినిక్స్

### ఇన్ఫ్యూజన్ టెక్నాలజీతో భారతదేశ అత్యంత అధునాతన మైక్రో-ఛానలింగ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశ విశ్వసనీయ చర్మవ్యాధి నిపుణుల నేతృత్వంలోని క్లినిక్ చైన్ ఒలివా క్లినిక్స్,ఆధునిక చర్మ పున రుజ్జీవనం, దీర్ఘకాలిక చర్మ ఆరోగ్యాన్ని పెంచడానికి రూపొందించిన ఇన్ఫ్యూషన్ టెక్నాలజీతో కూడిన అధు నాతన మైక్రో-ఛానలింగ్ అయిన డెర్మాఫ్రాక్‌ను ప్రారంభించడం ద్వారా ప్రజలను యవ్వన అనుభూతి చెందేలా యవ్వనంగా కనిపించేలా చేయాలనే తన ప్రధాన వాగ్దానాన్ని పునరుద్ఘాటించింది. డెర్మాఫ్రాక్ అనేది కచ్చితమైన మైక్రో-ఛానలింగ్, శక్తివంతమైన సీరం ఇన్ఫ్యూషన్‌ను కలిపి, ఇంజెక్షన్లు, డౌన్ టైమ్ లేదా అసౌకర్యం లేకుండా లోతుగా, నియంత్రిత రీతిలో చొచ్చుకుపోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ చికి త్స ఉన్నతమైన గ్లో, కొల్లాజెన్ స్టిమ్యులేషన్, హైడ్రేషన్, టెక్స్చర్ రిఫైన్‌మెంట్‌ను అందించడం కోసం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది.

చర్మసంబంధమైన నైపుణ్యం, అధునాతన సాంకేతికతతో కనిపించే, శాశ్వత ఫలితాలను అందించడంలో ఒలివా నిబద్ధతలో దీన్ని ప్రవేశపెట్టడం మరో మైలురాయిని సూచిస్తుంది. ఇది ఒలివా చర్మవ్యాధి నిపుణులకు అత్యంత అనుకూలీకరించిన చికిత్సా ప్రణాళికలను రూపొందించడానికి మరింత సాధికారత ఇస్తుంది - వారు చర్మానికి మరింత కచ్చితత్వంతో చికిత్స చేయడానికి, నిర్వహించడానికి, పునరుజ్జీవింపజేయ డానికి, దీర్ఘకా లిక, వైద్యపరంగా నిరూపితమైన ఫలితాలను అందించడానికి వీలు కల్పిస్తుంది. గ్లోబల్ డెర్మాఫ్రాక్ టెక్నాలజీ భాగస్వామి బృందంతో కలిసి ఒలివా జూబ్లీ హిల్స్ క్లినిక్‌లో ఈ కార్యక్రమం జరిగింది. సాయంత్రం కార్యక్రమానికి ప్రఖ్యాత నటి అనన్య నాగళ్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒలివా, డెర్మాఫ్రాక్‌తో తన స్వంత అనుభవాన్ని అనన్య నాగళ్ల పంచుకున్నారు. నిరంతరం కెమెరా ముందు ఉండటం, నా చర్మం, జుట్టు, శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం నాకు భరించ లేని విషయం. నేను సైన్స్ నేతృత్వంలోని, చర్మవ్యాధి నిపుణులచే నడిపించబడిన బ్రాండ్‌లను విశ్వసిస్తాను - అందుకే ఒలివా ఎల్లప్పుడూ నేను ఇష్టపడే ప్రదేశాలలో ఒకటి. డెర్మాఫ్రాక్ నొప్పిలేకుండా ఉంటుంది, త్వరగా పూర్తవుతుంది, డౌన్ టైమ్ అంటూ ఏమీ ఉండదు. నా చర్మాన్ని తాజాగా, హైడ్రేటెడ్‌గా, కెమెరాకు సిద్ధంగా ఉంచడానికి నేను ప్రతి నెలా చేయగలిగే చికిత్స ఇది. సున్నితమైన ప్రాంతాలలో కూడా చాలా మృదువుగా ఉండటం వల్ల ఇది నాకు చాలా ఇష్టం - ఇది నిజంగా చర్మ ఆరోగ్యానికి భవిష్యత్తులా అనిపిస్తుంది" అని అన్నారు. ఒలివా క్లినిక్స్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖా సింగ్, డెర్మాఫ్రాక్ ఒలివా శాస్త్రీయ పునాదిని ఎలా బల పరుస్తుందో వివరించారు: ఒలివాలో, మా ఉద్దేశ్యం సరళమైనది కానీ శక్తివంతమైనది - సురక్షితమైన, నిరూపితమైన, వైద్యపరంగా మంచి చికిత్సల ద్వారా ప్రతి వ్యక్తి యవ్వన అనుభూతి చెందేలా, యవ్వనంగా కనిపించేలా చేయడంలో సహాయపడటం. క్రమబద్ధీకరించని మైక్రోనీడ్లింగ్ పద్ధతులు కోలుకోలేని నష్టాన్ని కలిగించే ప్రపంచంలో, డెర్మా ఫ్రాక్ సురక్షితమైన, అత్యంత అధునాతన మైక్రో-ఛానలింగ్ వ్యవస్థగా నిలుస్తుంది. ఇది గాయం లేకుండా కచ్చితత్వాన్ని అందిస్తుంది. ఎక్కువ సమయం లేకుండా ఫలితాలను త్వరగా అందిస్తుంది. ఇది నిర్వహణ కోసం మాత్రమే కాదు - ఇది చర్మానికి చికిత్స చేయడం, బలోపేతం చేయడం కోసం" అన్నారు.

# బోరబండ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం



అల్లాపూర్ , మేజర్ న్యూస్ : బోరబండ స్పీకర్ సెక్షన్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్ , సీనియర్ నాయకులు విజయకుమార్, మహిళా ప్రెసిడెంట్ దేవమణి, సీనియర్ నాయకులు అజయ్ , ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ వసంతరావు, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, యూత్ ప్రెసిడెంట్ బాబురావు, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పవనం శివశంకర్ మాల ( బొట్టు శివ ) శేఖర్ పాల్గొడం జరిగింది.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



కందుకూరు,మేజర్‌న్యూస్(నవంబర్ 26):భారత రాజ్యాగం దినోత్సవం ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం టీఎస్ఎస్‌వో ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మినివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ప్రతి భారతీయునికి స్వేచ్ఛ, సమానత్వం,న్యాయం,సోదరభావం వంటి మూల




హక్కులను ప్రసాదించిన జీవన దిక్సూచి చదువుకునే హక్కు, ఓటు హక్కు, ఆర్థిక స్వావలంబనకు దారితీసే అనేక హక్కులను రాజ్యాంగమే మనకు ఇచ్చిందన్నారు.దేశానికి ఆత్మలాంటిది రాజ్యాంగమని, విలువలు, బాధ్యతలను ప్రతి విద్యార్థి పాటించి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలనే సందేశాన్ని అందించారు.

# కేవలం 24 గంటల్లోనే డకాయిటీ గ్యాంగ్‌ను అరెస్టు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంటికి రక్షణగా నిలవల్సివచ్చిన సెక్యూరిటీ గార్డుయే,ఇంట్లో దొంగతనానికి పాల్పడేందుకు మరో ఆరుగురు అనుచరులతో దొంగతనానికి ప్రయత్నించి,చివరికి కటకటాలపాలయిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. కేవలం 24 గంటల్లోనే ఈ కేసును జూబ్లీహిల్స్ పోలీసులు నిందితులను అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను ఇన్‌స్పెక్టర్ కె. వేంకటేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....జూబ్లీహిల్స్ రోడ్ నెం. 23/ఏ ప్లాట్ నెం. 341/ఏ,దయా చంద్ దయాల్ (61) ఇంటివద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వాడే,ఆర్థిక ఇబ్బందులనుంచి బయటపడేందుకు, ఏకంగా రక్షణగా నిలిచే ఇంటి యాజమాని ఇంట్లోనే చోరీ చేసేందుకు ఏకంగా యాజమానిని తాళ్ళతో బంధించి,కత్తితో బెదిరించి,గాయపర్చినప్పటికి, ఆకస్మాత్తుగా ఆ డకాయిటీ గ్యాంగ్ దొంగతనం ప్రయత్నం విఫలం కావడంతో, పరారీ అయినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి, పరారీ అయిన ఈ డకాయిట్ గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలోకి దింపడమేగాక, ఫింగర్ ప్రింట్ నిపుణులను సంఘటన స్థలానికి రప్పించి, కేసును సీరియస్‌గా తీసుకుని ధర్యాప్తు చేపట్టగా, చాకచక్యంగా తమ పోలీసులు పరారీలోనున్న ఆరుగురు నిందితులు కె.దాదా పీర్,మల్లేల సాయికుమార్,షేక్ ఇర్ఫాన్ బాషా,బి.కె. చైతన్య,టి. నర్సింహా చరన్, సంగూ కృష్ణ కాంత్‌లను అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు , పరారీలో ఉన్న మరో నిందితుడు ఏరుకల గురుస్వామికోసం తీవ్రంగా తమ పోలీసులు గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో ఎస్.ఐ. జగదీష్ తోపాటు పోలీసు సిబ్బంది ఎంతో కీలక పాత్రను పోషించారు.